


## ఎండ లేదు మిత్రమా..!
## రైలులోనే దుస్తుల ఆరవేత

గత వారం రోజులుగా వర్షం కురుస్తోంది. సూర్యుడు కనిపించకపోవడంతో ఉతికిన బట్టల ఆరటం లేదు. వెచ్చని గాలి కోసం ప్రజలు వెంపర్లాడుతున్నారు. దీంతో దుస్తులను ఆరబెట్టేందుకు ప్రజలు రైలును ఆశ్రయిస్తున్నారు. గురువారం డోర్నకల్ నుంచి ఖాజీపేట వెళ్తున్న సింగరేణి ట్రైన్ లో ఓ ప్రయాణికుడు ఇలా తన దుస్తులను ఆరబెడుతుండగా వరంగల్ వాయిస్ క్లిక్ అనిపించింది. -వరంగల్ వాయిస్, డోర్నకల్


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 346 గురువారం | 08 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




2లో

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2లో

## హైకోర్టు ఏజీపీగా రూహీ నబీల

వరంగల్‌కు దక్కిన గౌరవం

# కలగానే.. స్వచ్ఛ్ స్వస్త్ వరంగల్

### గాడితప్పిన గార్బేజ్ ఫ్రీ సిటీ
### పేరుకుపోతున్న చెత్త
### కనిపించని స్వచ్ఛ ఆటోలు
### కంపు కొడుతున్న కాలనీలు

గార్బేజ్ ఫ్రీ సిటీ గాడి తప్పింది. స్వచ్ఛ్ వరంగల్.. స్వస్త్ వరంగల్ కలగానే మిగిలింది. వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో చెత్త చింత తీరడం లేదు. గార్బేజ్ ఫ్రీ సిటీగా మార్చాలన్న తపన బల్దియా పాలకుల నిర్లక్ష్యంతో ఆవిరైంది. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరంగల్ పోతన మందిరం, హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న అత్యాధునిక ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో వివిధ కాలనీలనుంచి స్వచ్ఛ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను అదే ఆటోలో రాంపూర్ డంపింగ్ యార్డ్‌కు తరలించడంతో కాలయాపన జరుగుతోంది. రోజుకు రెండు, మూడు ట్రిప్పులు కొట్టాల్సిన ఆటో ఒకే ఒక ట్రిప్పుకు పరిమితం కావడంతో చాలా కాలనీలలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోంది. ప్రధాన రహదారులు సైతం చెత్తతో నిండుకుని దుర్గంధం వెదజల్లుతున్నాయి. అయితే గ్రేటర్ పరిధిలోని అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, కాంట్రాక్టర్లు కొన్ని సంవత్సరాల పాటు పనులను సాగదీస్తున్నా అడిగేవారు కరువయ్యారన్న ఆరోపణలున్నాయి. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు ఏసీ రూములకు పరిమితం కాగా పాలకవర్గం బెంజ్ కార్లలో చెక్కర్లు కొడుతూ జల్సా చేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. గతంలో పోల్చితే ఇంతటి అధ్వాన పాలకవర్గం మరొకటి లేదంటున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్






వివరాలు 2లో..



8 లో..

## కేయూలో సీఏటీసీ క్యాంప్

క్యాడేట్స్‌కు పాయింటు 22 రైఫిల్‌తో శిక్షణ

ఇండియన్ ఆర్మీలో యువత చేరడానికి ఇదొక పునాది

కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామ్ దొరై



2లో..

## అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



# కలగానే.. స్వచ్ఛ్ స్వస్థ్ వరంగల్

## గాడితప్పిన గార్బేజ్ ఫ్రీ సిటీ
## కనిపించని స్వచ్ఛ ఆటోలు
## పేరుకుపోతున్న చెత్త
## కంపు కొడుతున్న కాలనీలు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో చెత్త చింత తీరడం లేదు. గార్బేజ్ ఫ్రీ సిటీగా మార్చడమే బీడబ్ల్యూఎంసీ లక్ష్యమంటూ చెబుతున్నప్పటికీ చెత్త సమస్య రోజురోజుకూ జఠిలంగా మారుతోంది. నగరంలోని ప్రధాన రహదారులవెంట ఉన్న డస్ట్ బిన్ లను పూర్తిగా తొలగించడంతో చెత్త ఎక్కడ వేయాలో తెలియక దుకాణదారులు రాత్రి సమయాల్లో రోడ్లపైనే వేస్తున్నారు. తెల్లారేసరికి ఆయా ప్రాంతాల్లో చెత్త గుట్టలుగా పేరుకుపోతోంది. చెత్తను తొలగించాలంటూ బల్దియా ఆరోగ్య శాఖ అధికారులకు, స్థానిక కార్పొరేటర్లకు ఫిర్యాదులు చేసినా పట్టించుకునేవారే కరువయ్యారు.

### కంపు కొడుతున్న కాలనీలు..

గతంలో ప్రతి రోజు ఇంటికి వచ్చి చెత్తను సేకరించే స్వచ్ఛ ఆటోలు నేడు మూడు, నాలుగు రోజులకు గాని దర్శనమియ్యడంలేదు. ఇదేమిటని ప్రశ్నిస్తే పోతన నగర్, ఉర్సు రంగలీల మైదానం, బాలసముద్రంలో ఉన్న ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో చెత్త డంపింగ్ ను నిలిపివేశారని, దీంతో రాంపూర్ లోని డంపింగ్ యార్డ్ కు చెత్తను తరలించడంలో ఆలస్యం జరుగుతోందంటూ సమాధానం చెబుతున్నారు. నగరంలోని స్వచ్ఛ ఆటోలన్నీ రాంపూర్ కు చేరుకోవడంతో అక్కడ డంపింగ్ ఆలస్య మవుతోందని, గంటల కొద్దీ క్యూ కట్టాల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు. దీంతో రోజు మూడు ట్రిప్పులు కొట్టాల్సిన స్వచ్ఛ ఆటోలు ఒక్క ట్రిప్పుకే పరిమితమవుతున్నాయి.

### నత్తనడకన పనులు..

ఆధునిక పద్దతిలో చెత్త రవాణా చేసేందుకు వీలుగా వరంగల్ పోతన మందిరం, హనుమకొండ బాలసముద్రంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనులు నత్తనడకన సాగుతున్నారు. నిబంధనల మేరకు ఎప్పుడో పనులు పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ పట్టింపులేని తనంతో నెలలు గడుస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో నగరంలో చెత్తను డంప్ చేసేందుకు అవకాశం లేకపోవడంతో స్వచ్ఛ ఆటోలు కిలో మీటర్ల దూరంలో ఉన్న మడికొండ డంపింగ్ యార్డ్ కు పోవాల్సిన పరిస్థితి నెలకొంది. నగర పాలక సంస్థ అధికారులు, పాలకవర్గం, కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేసి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. పనుల విషయంలో అధికారులు చిత్తశుద్ధి చూపాలంటున్నారు. అప్పుడే స్వచ్ఛ్ వరంగల్..స్వస్థ్ వరంగల్ కల నెరవేరుతుందంటున్నారు.

# ముహూర్తం సెట్ కావట్లే..

## ప్రారంభానికి ఎదురు చూపులు
## మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీ ఆవేదన




**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** మొగుళ్ళపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభానికి ముహూర్తం సెట్ కావట్లే..దీంతో నన్ను ప్రారంభించేదెవరు..? ప్రారంభోత్సవాల పేరుతో నన్ను ఎందుకు అవమానిస్తున్నారంటూ మొగుళ్ళపల్లి నూతన గ్రామపంచాయతీ ఆవేదన చెందుతోంది. గత ప్రభుత్వ హాయంలో రూ.20 లక్షల వ్యయంతో తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు అన్ని హంగులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవానికి అడ్డంకులే ఎదురవుతున్నాయి. గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి దశకు చేరుకున్న సమయంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి..భూపాలపల్లి శాసనసభ్యులుగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపొందారు. ఆయనతోనైనా ప్రారంభోత్సవం చేసేందుకు జనవరి 31 న ముహూర్తం ఖరారు చేశారు. అన్ని సిద్ధం చేసుకున్నాక అనివార్య కారణాలతో మళ్లీ ప్రారంభోత్సవం వాయిదా పడింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆరు నెలలు గడుస్తున్నా మంచి ముహూర్తం సెట్ కావట్లేదు. ఇప్పటికైన రాజకీయ జోక్యం విడనాడి మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీని ప్రజలకు అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కళాశాలల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. నూతనంగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే సంకల్పంతో సీపీ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించుకోవడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సీనియర్లు, జూనియర్లు అని బేదాభిప్రాయం లేకుండా సీనియర్లు మార్గదర్శకులుగా వ్యవహరించాలన్నారు. ర్యాగింగ్ అత్యంత అమానుష చర్య అన్నారు. తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు. ర్యాగింగ్ కు పాల్పడితే జైలు జీవితం తప్పదన్నారు. దీంతో విద్యార్థుల బంగారు భవిష్యత్ ప్రమాదంలో పడుతుందన్నారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు తరుచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలన్నారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ కు గురైన విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 కు సమాచారం అందించాలని సీపీ విద్యార్థులకు సూచించారు.

# హైకోర్టు ఏజీపీగా రూహీ నబీల

## వరంగల్‌కు దక్కిన గౌరవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కేంద్రానికి చెందిన రూహీ నబీలను తెలంగాణ హై కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిన్ననాటి నుంచే న్యాయవాద వృత్తిపై మక్కువతో రూహీ ఇంటర్ వరకు హనుమకొండలో చదివి, ఎల్ఎల్ బి, ఎల్ఎల్ఎంను ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. తన తండ్రి మహమూద్ ప్రభుత్వ న్యాయవాదిగా వరంగల్ జిల్లా కోర్టులో పనిచేసారు. తండ్రి బాటలో నడిచిన రూహీ 2016 లో తెలంగాణ బార్ కౌన్సిల్‌లో తన పేరు నమోదు చేసుకొని న్యాయవాదిగా మొదట వరంగల్ కోర్టులో పని చేశారు. అనంతరం ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు రాష్ట్ర హై కోర్టులో తన ప్రాక్టీసును మొదలు పెట్టారు. రూహీ క్రమశిక్షణ, పని విధానం చూసిన తెలంగాణ ప్రభుత్వం తనను ఏజీపీగా నియమించింది. చిన్న వయస్సులోనే ఏజీపీ సాధించిన రూహీ నబీలాకు మంచి భవిషత్ ఉంది. విధి నిర్వహణలో ఎలాంటి పక్షపాతం, తారతమ్యం లేకుండా వ్యవహరిస్తానని ఆమె ప్రకటించారు. తన పట్ల నమ్మకంతో బాధ్యత అప్పగించిన న్యాయ అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు రూహీ కృతజ్ఞతలు తెలిపారు. రూహీ నబీల నియామకంపై కేసముద్రం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ మోహన్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ నాయకులు జంగ స్వప్న, రమాదేవి, న్యాయవాదులు సాయిని నరేందర్, రెహమాన్, ఆండాలు, రాధిక శర్మ, శిరీష్, పరిస్మిత సైకియా, ముఖ్రం ఖాన్, వెన్నపూజ పరుషరాజ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# అమ్మవారిని దర్శించుకున్న

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారిని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదయ శాఖ కమిషనర్ మంత్రిప్రగడ హనుమంతరావు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈఓ శేషుభారతి, ప్రధానార్చకుడు భద్రకాళి శేషు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కదంభం, మామాడి, మారేడు మొక్కలను నాటారు. అనంతరం గోశాలలో గోవులకు గోగ్రాసం పెట్టి ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహామండపంలో వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ స్థపతి వల్లీ నాయగం, డీఎఫ్ఓ కిషన్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయ శాఖ ఈఈ దుర్గాప్రసాద్, ఉపకమిషనర్ టి.శ్రీకారంతా రావు, డీఈఈ రమేష్, సహాయ కమిషనర్ రామల సునీత, కుడా పీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగా రావు, పర్యవేక్షకులు గౌరీశంకర్, విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో భక్తుల కిటకిట



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పవిత్ర శ్రావణమాసం మొదటి గురువారం కావడంతో ఏషియన్ మాల్ పక్కన గల సాయిబాబా మందిరం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే మందిర పూజారులు కిషోర్ శర్మ మణిశర్మ, చందులు మంగళ స్నానం అభిషేకం అష్టోత్తర కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మందిరానికి విచ్చేసి బాబా దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్న హారతి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు బాబా ప్రసాదాన్ని స్వీకరించారు. స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందిరంలో మొబైల్ వైద్య సేవలు డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో నిర్వహించి ఉచితంగా అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాలను మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు రాకాం సదానంద, నిమ్మల శ్రీనివాస్, వేయిగండ్ల రమేష్, డాక్టర్ పూస సురేష్ కుమార్ తదితరులు పర్యవేక్షించి భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాటు చేశారు

## నేత్రదానం మహాదానం

### ఇద్దరి అంధులకు చూపునిచ్చిన అంకిత



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండలంలోని రాపాకపల్లి గ్రామవాసి కందుకూరి అంకిత (20) అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తెల్లవారుజాము మరణించింది. తల్లిదండ్రులు కుమారస్వామి, కుటుంబ సభ్యులు "సమాజ హితం కోరి ""నేత్రదానం చేయుటకు ముందుకు రాగా, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో""" వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఎల్ వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణులు" రాజేంద్రప్రసాద్ ద్వారా నేత్ర సేకరణ (నేత్రదానం) చేయడమైంది. నేత్ర దాత అంకిత నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపునిచ్చిన వారయ్యారు. ఈ త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. ప్రపంచ అవయవ దాన వారోత్సవాలు ఈ నెల 7 నుంచి 13 ఆగస్టు వరకు జరుగుతున్న సందర్భంగా అందరం నేత్ర, అవయవ, శరీర దానంపై అవగాహన కలిగి ఉండి, సామాజిక బాధ్యతగా మరణానంతరం నేత్ర అవయవ శరీర దానం చేద్దామని అసోసియేషన్ అధ్యక్షుడు మనవి చేశారు. వివరాలకు 8790548706 నంబర్ ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, రామస్వామి, సుధాకర్, గ్రామ చర్చి పాస్టర్ పాల్గొన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్రావు యాదవ్ , కార్యవర్గ సభ్యులు ఉపేందర్ రెడ్డి, రాజమౌళి, రాజేంద్రప్రసాద్, కేదారి, కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా పారిశుద్ధ్య కార్మికుడి జన్మదినం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్థానిక మున్సిపాలిటీలో పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న మంగళపల్లి రాములు జన్మదినం సందర్భంగా తోటి పారిశుద్ధ్య కార్మికులు కేక్ కట్ చేసి రాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య ట్రాక్టర్ డ్రైవర్ గా చాలా కాలం నుంచి విధులు నిర్వహిస్తూ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్న రాములు జన్మదిన సందర్భంగా తోటి పారిశుద్ధ్య కార్మికులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో రాములు మరిన్ని జన్మదిన కార్యక్రమాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి,వెంకన్న, శ్రీరామ్, సోమక్క, సుగుణమ్మ, రామస్వామి, వెంకన్న, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పశుమిత్రలకు కనీస వేతనం అమలు చేయాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్




**వరంగల్ వాయిస్, జనగామ :** పశుమిత్ర వర్కర్ యూనియన్ (సీఐటీయూ) జనగామ జిల్లా కమిటీ సమావేశం మంగ అధ్యక్షతన జరగగా మ్యుఖ్య అతిధిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పశువులకు వైద్యం చేస్తూ పశుపోషకులకు, పశుసంవర్ధక శాఖకు మధ్య వారిధిగా పనిచేస్తూ పశుపోషణపై అవగాహన కల్పిస్తున్న పశుమిత్రలను ప్రభుత్వం కనీస వేతనం అమలు చేసి, వారికి గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అత్యంత కీలకమైంది. వ్యవసాయానికి పాడి పరిశ్రమ ముఖ్యమైనది. పాడి పరిశ్రమ బాగోగులు చూసే పశుమిత్రల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. ఈ తరుణంలో పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించాలని, కనీస వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలలో చురుకుగా ఉన్న సభ్యురాలిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇచ్చి పశు మిత్రగా జిల్లా వ్యాప్తంగా సుమారు సుమారు 50 మందిని నియమించడం జరిగింది. ఈ సిబ్బంది అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన బడుగు బలహీన తరగతుల మహిళలు. పశుమిత్రలు పశుపోషకులకు-పశు సంవర్ధక శాఖకు మధ్య వారధిలా పనిచేస్తూ పశువులకు వైద్య సేవలు, పశు పోషణపై అవగాహన కల్పిస్తూ పశు ఉత్పత్తుల మార్కెటింగ్ సమాచారం, పశువుల బీమా మొదలైన సేవలు అందిస్తున్నారు. దేశ ఉత్పత్తిలో రెండవ భాగంగా ఉన్న పశు సంపదను పరిరక్షిస్తున్న పశుమిత్రలకు ప్రభుత్వం ఎలాంటి వేతనం గానీ, పని భద్రత లేకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు. పశుమిత్రులను ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం చేసి మండలాలలో ఉన్న ప్రాథమిక బస్సు వైద్యశాలలో వారు సేవలను ఉపయోగించుకోవాలని వారు కోరారు. పశు వైద్యశాలలో డాక్టర్లు, ప్రైవేట్ వ్యక్తుల ద్వారా పశువులకు చికిత్స చేయించడం సరికాదన్నారు. పశుమిత్రులందరికి ఎలక్ట్రానిక్ బైక్ లు ఇవ్వాలి, యూనిఫామ్, బ్లౌజులు, మాస్కులు, మందులతో కూడిన కిట్లు, పనిభద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సరళ, స్వరూప, సంధ్య , అనిత, మనీలా, స్వప్న, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## 'జితారా ఏఐ'సంస్థకు ఎంపికైన 15 మంది విద్యార్థులు



**వరంగల్ వాయిస్, కేయూ :** హైదరాబాద్ లోని "జితారా ఏఐ" సంస్థ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో, విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్), మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల కోసం ప్రాంగణ నియమకాలు చేపట్టినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం చివరి సంవత్సరం చదువుతున్న అన్ని బ్రాంచ్ లకు చెందిన 250మంది విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో పాల్గొనున్నట్లు తెలిపారు. మొదటి రౌండ్ (రాత పరీక్షలో) 55 మంది విద్యార్థులు ఎంపికైనట్లు, వీరికి రెండవ రౌండ్ టెక్నికల్, మూడవ రౌండ్ హెచ్ ఆర్ నిర్వహించటం జరిగిందన్నారు. వీరిలో 15 మంది విద్యార్థులు ఎంపిక కావటం జరిగిందని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం రూ. 5.50 నుంచి 7.00 లక్షలుగా ఉంటుందని, వీరి నియామకం జూన్, 2025 నుంచి అమలులోకి వస్తుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంగా పని చేయాలని తెలిపారు. ఈ కొంత కాలంలో నూతన స్కిల్స్ కొన్ని నేర్చుకోవాలని తెలిపారు. దీనికి సంబంధించిన పత్రాలను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ ఆఫీసర్లు బొల్లం కిరణ్ కుమార్, రమణ బాబు, కంపెనీ ప్రతినిధులు శ్రీ విష్ణు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి సహకరించాలి

### కార్పొరేటర్ మామిండ్ల రాజు



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో డివిజన్ ప్రజలు భాగ్య స్వాములు కావాలని డివిజన్ అభివృద్ధికి సహకరించాలని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 31వ డివిజన్ లోని దుర్గాదేవి కాలనీలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో డ్రైనేజీ లో చెత్తాచెదారం తీపించి పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే, మురికి నీరు వలన వ్యాధులు రాకుండా దోమల నివారణకు రసాయనాలను చల్లించారు. ప్రజలందరూ రోగాల బారిన పడకుండా సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలు కూడా ముందుకు వచ్చి మాతో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ డీఈ రాజ్ కుమార్, వార్డు ఆఫీసర్ లోకనాథం, ఆర్పీలు, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వన మహోత్సవంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలానికి చెందిన 107 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 30లక్షల 60 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపడతామని, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తున్నదని వెల్లడించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని తెలిపారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రూ. 2లక్షల లోపు రైతు రుణ మాఫీ జరుగబోతుందని తెలిపారు. తెలంగాణలో రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేల కోట్ల రూపాయలకు రైతుల కోసం కేటాయించలేదన్నారు. ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందన్నారు. వచ్చే నెలలో ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా అందజేయబోతున్నామన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను వెంటనే అమలు చేయాలి

## సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు చేయాలనే డిమాండ్ తో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ టి.శ్రీకాంత్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ అదికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. ముఖ్యంగా ఇచ్చిన అన్నీ హామీలతో పాటు 8 గ్యారంటీలను అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రుణ మాఫీని కూడా హామీ ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, తప్పులు పడిన వేలాది మంది రైతుల పేర్లను సరిచేసి వారికి బేషరతుగా రుణమాఫీ అందించాలని, అలాగే నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్, డివిజన్ నాయకులు సాబిరీకానీ మోహన్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) వరంగల్ డివిజన్ అధ్యక్షుడు అర్షం సుధాకర్, నాయకులు ఐత ఎల్లయ్య, పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, జిల్లా నాయకులు వంశీ పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితులను ఆదుకుందాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేరళలో ప్రకృతి వరద బీభత్సం వల్ల నష్టపోయిన ప్రజలకు ఆర్థిక సాయం అందించాలని సీఐటీయూ కార్యకర్తలు మండి బజార్ లో ఇంటింటా షాప్ టు షాపు తిరిగి వరద బాధితులకు సహాయ నిధిని వసూలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ట్రాన్స్ పోర్ట్ అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేరళ వయనాడు గత 10 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా తీవ్రంగా నష్టపోయింది. కేరళ రాష్ట్రం ప్రకృతి వరద బీభత్సం వల్ల వ్యాపార వర్గాలు, రోడ్లు భవనాలు నీట మునిగి పరిస్థితి దారుణంగా మారి వేలాది మంది ప్రజలు నిరాశ్రాయిలు కావడంతో పాటు వందల మంది చనిపోయారు. ఈ నేపథ్యంలో కేరళ రాష్ట్రాన్ని వరద బీభత్సానికి గురి అయిన ప్రజల్ని ఆదుకోవడం కోసం మీ వంతు సహాయం అందించాలని ప్రజలకు, వ్యాపార వర్గాలకు విజ్ఞప్తి చేశారు. అప్పాజీ, వాణి, జుబేదా, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, ఉడుత మల్లేశం, మార్గం కిరణ్, మురళి, మెహబూబ్, సదానందం పాల్గొన్నారు.

## నూతన భవనాన్ని నిర్మించాలి



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఉన్న బాయ్స్ హైస్కూల్ ను సందర్శించి విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ మాట్లాడుతూ 90 ఏళ్లకు పైబడిన చరిత్ర స్వాతంత్రోద్యమ వారసత్వం కలిగిన పాఠశాల నేడు వానకు కురుస్తూ ఎండకు ఎండుతూ పై పెచ్చులు ఊడి శిథిలావస్థకు చేరుకుందన్నారు. గదులు లేక విద్యార్థులు వంటశాల లేక వంట మనుషులు అలాగే ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై వెంటనే ప్రజాప్రతినిధులు స్పందించి నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం శిథిలావస్థ లో ఉన్న భవనాన్ని కూల్చాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఏ పాఠశాలకు లేనటువంటి అతిపెద్ద ఆట స్థలం నాలుగు ఎకరాలపైన ఈ బడికి ఉందని, వెంటనే అధికారులు గుర్తించి పాఠశాలకు నూతన బిల్డింగును నిర్మించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పాల్గొన్నారు.

## టూరిజం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** టూరిజం డిపార్ట్ మెంట్ల లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై టూరిజం మినిస్టర్ జూపల్లి కృష్ణారావును మాజీ ఎమ్మెల్యే, టూరిజం గౌరవాధ్యక్షుడు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నరసింహ, టూరిజం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, సాంబశివరెడ్డి , రమేష్, ఎగ్ బాల్, గోపి, పల్లె నరసింహ, కే శ్రీనివాస్, కే.లక్ష్మీనారాయణ, కే ఉప్పలయ్యలు గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత 20 సంవత్సరాలుగా టూరిజం డిపార్ట్ మెంట్ల లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## తరగని ఆస్తి చదువు



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపాలిటీ ఒకటో వార్డులోని సీఎస్ఐ తెలుగు అండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో, అంగన్వాడీ సీఎస్ఐ- 2 సెంటర్ ఎస్సీ కాలనీ లలో విద్యార్థిని విద్యార్థులు దోమ కాటు వలన డెంగీ, మలేరియా, విష జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ సూచించారు. అలాగే, స్కూల్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, పిల్లలకు విద్యాబుద్ధులు చిన్ననాటి నుంచే చక్కగా నేర్పించాలని, తరగని ఆస్తి చదువు అని, చదువు అనే ఆస్తి ముందు ఏ ఆస్తి పనికిరాదని టీచర్లకు తెలిపారు. మానవ మనుగడకు చెట్లు జీవనాడులని ప్రతి ఒక్కరూ ప్రభుత్వంతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంటికి 5 మొక్కల చొప్పున పెంచాలని, వ్యక్తిగత శుభ్రత పాటించి ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసర్ ఎండీ షమీం, ఆర్పీ జయప్రద, ఆశ వర్కర్ మార్తా, సీఎస్ఐ స్కూల్ ఉపాధ్యాయుడు రవీందర్, అంగన్వాడీ టీచర్ భాగ్య, ఆయా శారద, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పద్మశాలీలు



**వరంగల్ వాయిస్, జనగామ :** పద్మశాలి నేత కార్మికులు, కుల పెద్దలు గురువారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. పద్మశాలి నేత కార్మికులు కోలుకొండ గ్రామానికి చెందిన రచ్చ కృష్ణమూర్తి, పాము భిక్షపతి నిన్న చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కార అవార్డును, రూ. 25వేల నగదు పారితోషికం అందుకున్నారు. ఈ సందర్భంగా నేడు జిల్లా కలెక్టర్ ను, ఏడీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ పోపా అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ చైర్మన్ కెఎల్ఎన్ స్వామి, కాముని శ్రీనివాస్, కారంపూడి సతీష్, నల్ల సత్యనారాయణ, సభ్యులు, జనగామ పట్టణ వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు భోగ కైలాసం, గౌరవ అధ్యక్షులు గాడి పల్లి బాలరాజు, కోశాధికారి గాడిపెల్లి కిషోర్ కుమార్ సభ్యులు పాల్గొన్నారు.

## దళిత మహిళపై వేధింపులను సహించం

### డీఐ రామిరెడ్డిని కఠినంగా శిక్షించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దళిత మహిళను వేధించిన షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ రామిరెడ్డిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ మంద ఆదేశాల మేరకు కొద్ది రోజుల క్రితం షాద్ నగర్ పరిధిలో దళిత మహిళ సునీత కుటుంబంపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంఘటనపై నేడు రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు కు వినతి పత్రాలు అందజేస్తున్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఇస్సంపెల్లి ఉపేందర్ అధ్యక్షత కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ట్రైనీ కలెక్టర్ (స్థానిక సంస్థల) లెనిన్ వట్చల్ టొప్పోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే డీఐ రామిరెడ్డిని విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని, అతడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించడంతో పాటు రిటైర్డు జడ్జితో విచారణ జరిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జిలు ఎల్. విజయకాంత్, దార ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్షులు పాల్వాయి బుచ్చి రాములు, గుగులోత్ నరేష్ నాయక్, కోశాధికారి తప్పెట్ల చాణక్య, వినయ్, శ్రీను, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్, టేస్కాబ్ చైర్మన్ మార్నెని



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో రూ.31 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, ఇస్సిపేట గ్రామంలో రూ.27 లక్షలతో నిర్మించిన గోదాంను గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరక్టర్ సంపెల్లి నర్సింగ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, డీసీవో శైలజ, డీసీసీబీ సీఈఓ వజీర్ సుల్తాన్, డైరెక్టర్లు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సీపీని కలిసిన నూతన పోలీస్ అధికారులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా ధర్మసాగర్, స్టేషన్ ఘన్ పూర్, పోలీస్ స్టేషన్ నూతన ఇన్ స్పెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన ఇన్ స్పెక్ట ర్లు ప్రవీణ్ కుమార్, వేణుతో పాటు ఐటీ కోర్ విభాగం ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌తో పాటు పర్వతగిరి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా విధుల్లో చేరిన ప్రవీణ్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ పట్ల ప్రజలకు గౌరవం పెంచే విధంగా, నీతి నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డి పీహెచ్ సీని సందర్శించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలపై డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఎవరూ కూడా విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకూడదని, అందరు విధులకు సక్రమంగా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు రఘు, మాధవుడు పాల్గొన్నారు.

# ఉన్నమాట అంటే ఉలుకెందుకు ?




**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** కాంగ్రెస్ హయాంలో గ్రామ పంచాయతీలు పూర్తిగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ సైతం కష్టంగా మారిందని చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతున్నదని, సర్పంచులు అబద్ధం చెపుతున్నారని మంత్రులు అంటున్నారని సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి అన్నారు. ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నపటికీ గ్రామ పంచాయతీలకు 9 పైసలు కూడా చెల్లించలేదనేది అబద్దమా?, అని చదువు అన్నారెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా, సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని చదువు అన్నారెడ్డి కోరారు.

## కస్తూర్బా నియామకాల్లో పారదర్శకతను పాటించాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో త్వరలో చేపట్టనున్న హెడ్ కుక్, స్వీపర్ కం సానిటరీ వర్కర్, నైట్ వాచ్ మెన్ పోస్టుల భర్తీలో పారదర్శకతను పాటించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ మండల శాఖ పక్షాన తహసీల్దార్ వెంకటస్వామికి మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఎన్ఎచ్ఆర్సీ సభ్యులు మాట్లాడుతూ గతంలో కస్తూర్బా పాఠశాలల్లో చేపట్టిన నియామకాల్లో అనేక అవకతవకలు జరిగినట్లుగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈసారి ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా అర్హులైన అభ్యర్థులను ప్రతిభ ఆధారంగా మాత్రమే ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎన్ఎచ్ఆర్సీ ఇంచార్జి గారే జయరాజ్, జెరిపోతుల వంశీక్రిష్ణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడిని కలిసిన చందుపట్ల కీర్తి-సత్యపాల్ రెడ్డి



**వరంగల్ వాయిస్, తిరుపతి :** తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారి దర్శనంలో భాగంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడిని రైలు ప్రయాణంలో భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి-సత్యపాల్ రెడ్డి కలిశారు.

# పంచాయతీ ఎన్నికల ఓటర్ లిస్ట్ రూపకల్పనకు చర్యలు



**వరంగల్ వాయిస్, జనగామ :** కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడిన నేపథ్యంలో గ్రామాల వారీగా ఓటర్ల నివేదిక రూపొందించేందుకు పక్కా ప్రణాళిక అవసరమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల లిస్ట్ రూపకల్పనపై అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి సంబంధిత రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించేందుకు నియోజక వర్గం వారీగా పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనీలు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజక వర్గం ఓటర్ లిస్ట్ ను తీసుకొని నియోజక వర్గం వారీగా గ్రామపంచాయతీ ఓటర్ల నివేదిక రూపొందించాలని, వార్డు వారీగా బీఎల్ఓలతో పంచాయతీ సెక్రెటరీలు ఓటర్ నివేదిక తయారు చేయాలని, అనంతరం ఆయా గ్రామ ఓటర్ల సంఖ్యతో వార్డుల వారీగా, ఇంటి నెంబర్లతో రూపొందించిన ఓటర్ల సంఖ్య సరిపోవాలన్నారు. మార్పులు, చేర్పులు, తదనంతరం పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఆర్ డీఓ ఎన్.వసంత, ఆర్డీఓలు కొమరయ్య, వెంకన్న, ఏవో రవీందర్, మాస్టర్ ట్రైనీలు, ఎంపీడీఓలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుచ్చిరెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేవని విద్యార్థులు నిరసన తెలపడాన్నిబుధవారం భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లడంతో, గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిర్మాణ దశలో నిలిచిపోయిన టాయిలెట్స్ ను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారం పది రోజుల్లో పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ మేరకు అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాముఖ్యతనిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అనే కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాయంపేట మండలానికి పలుదపాలుగా రూ. 1 కోటి నిధులు కేటాయించడం జరిగిందని, దాదాపు పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలి హైదర్, మోత్కూరి భాస్కర్, ఆకుతోట సమ్మిరెడ్డి, బోనపల్లి రఘుపతి రెడ్డి, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ వికాసానికి పరిశోధనలే గీటురాయి

## రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిడి శ్రీనివాసరెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనార్థం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్ డీ విద్యార్థులకు ఐదు రోజుల గేస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం నాలుగో రోజులో భాగంగా గురువారం ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిడి శ్రీనివాసరెడ్డి అమెరికా నుంచి ఆన్ లైన్ లో హాజరై "పరిశోధన పద్ధతి ప్రక్రియ" అనే అంశం పై మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. సమాజ వికాసానికి సామాజిక శాస్త్ర పరిశోధనలు చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని, పరిశోధకులు పరిశోధన అంశం ఎంపిక విషయంలో శాస్త్రీయ పద్ధతిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశోధన శీర్షిక క్లుప్తంగా ఉండాలని, ప్రతి పరిశోధన ఒక కొత్త విషయం, కొత్త పరిష్కారం తెలియజేస్తుందని, ఎవరూ చెప్పని విషయం చెప్పేదే పరిశోధన అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు "డేటా సేకరణలో పరిశోదనా పద్ధతులు" అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు పరిశోధన అంశంపై పూర్తిగా అవగహన కలిగి ఉండాలని తెలిపారు. పరిశోధకులు క్షేత్రస్థాయిలో పరిశోధన అంశానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని నిబద్ధతతో సేకరించాలని, సమాచార సేకరణలో వాస్తవికతను ప్రపంచానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్, చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బుర్రి ఉమా శంకర్, డాక్టర్ మోహన్, డాక్టర్ బండి శ్రీనివాస్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ చేయడం నేరం

## సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి



**వరంగల్ వాయిస్, సుబేదారి :** విద్యార్థులు ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సుబేదారి ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ చేయటం అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని అన్నారు. ర్యాగింగ్ చేయడం నేరం, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వ కంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని ఇన్ స్పెక్టర్ కోరారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారని వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు మొదట తాము చదువుకోవడానికి కళాశాలలకు వస్తున్నామని విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. సరదాలకు వెళ్లి కష్టాలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

# వ్యక్తిత్వ నిర్మాణానికి లయన్ క్వెస్ట్ శిక్షణ

## మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణానికి లయన్ క్వెస్ట్ శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని లయన్స్ 320ఎఫ్ డిస్ట్రిక్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ ఆధ్వర్యంలో ఊర్సుగుట్ట ప్రాంతంలోని జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం జిల్లా లయన్ క్వెస్ట్ కన్వీనర్ లయన్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరుల సద్వినియోగం వారి నైపుణ్యాల పైన ఆధారపడి ఉంటుందన్నారు. కాబట్టి, భారతదేశం లాంటి అధిక జనాభా ఉన్న దేశంలో లయన్ క్వెస్ట్ ప్రోగ్రాం ఆవశ్యకత ఎంతైనా ఉందనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. యువతీ, యువకులు పెడదారిన పట్టకుండా సరైన మార్గంలో నడుచుకునేందుకు ఈ శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గౌరవ అతిథిగా హాజరైన మల్టిపుల్ కౌన్సిల్ క్వెస్ట్ ప్రోగ్రాం ప్రాజెక్టు మేనేజర్ లయన్ శివప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎంతో వ్యయ ప్రయాసలతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జ్యోతిబాపూలే వివిధ పాఠశాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఓపికతో అన్ని విషయాలు నేర్చుకొని వెళ్లి మీ పాఠశాలల్లో విద్యార్థుల్లో మంచి వ్యక్తిత్వ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. జ్యోతిబాపూలే పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ వై మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ఈ పాఠశాలల్లో వారి ఆత్మ విశ్వాసాన్నిపెంపొందించడానికి దోహదపడే ఈ క్వెస్ట్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేసినందుకు లయన్స్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి శిక్షకురాలుగా లయన్ కొండపల్లి రేణుక వ్యవహరిస్తున్నారు. జ్యోతిబాపూలే కాలేజీ విద్యార్థులు గత సంవత్సరంలో రాష్ట్ర ర్యాంకులు సాధించిన 14 మంది విద్యార్థులను లయన్ డాక్టర్ రాజలక్ష్మి, లయన్ మార్గం ప్రభాకర్, లయన్ రవీందర్ రెడ్డిలు విద్యార్థులను అభినందించి, సన్మానించి నగదు పారితోషకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి, మొదటి ఉపగవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ప్రోగ్రాం అసిస్టెంట్ కోఆర్డినేటర్ లయన్ పరికిపండ్ల వేణు, తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జ్యోతిబాపూలే 37 పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# గుర్రపు డెక్కలు తొలగించడంపై అధికారుల నిర్లక్ష్యం



**వరంగల్ వాయిస్, గుండ్ల సింగారం :** చెరువుల్లో కుంటల్లో నాళాల్లో పెరిగిన గుర్రపు డెక్కలను తొలగించడంలో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి విమర్శించారు. ప్రభుత్వం వీటిని తొలగించడం కోసం రెండు కోట్ల నిధులు కేటాయించిన కనీసం రెండు లక్షల రూపాయల పని కూడా చేయలేదని మండిపడ్డారు. అధికారులకు అనేకసార్లు గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసిన, మున్సిపాలిటీ కంట్రోల్ నెంబర్ కు మెసేజ్ పంపించిన స్పందనే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను తొలగించమని మొరపెట్టుకుంటే నా డిపార్ట్ మెంట్ కు సంబంధం లేదంటూ చేతులు ఎత్తివేస్తున్నారు. అధికారుల పని పట్ల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు. నీటి వాడకంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, కాలువల్లో నీరు నిల్వ ఉంటే ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వర్షాకాలం వల్ల నీటి నిల్వతో డెంగీ, మలేరియా లాంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్న ప్రజల ఆరోగ్యం పట్ల ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి చెరువుల్లో కుంటల్లో నాళాల్లో, డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కలు, వ్యర్థాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# 'చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ'



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఏవీవీ జూనియర్ కళాశాల, మట్టెవాడ పోలీస్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "స్వచ్ఛతనం -పచ్చదనం " కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మట్టెవాడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ టి గోపి విచ్చేసి చెట్లను నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ చెట్లతో పర్యావరణ పరిరక్షణ, మంచి వాతావరణం భవిష్యత్ తరాలకు అందించవచ్చని ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, తల్లిదండ్రుల పుట్టినరోజున చెట్లను నాటే కార్యక్రమాన్ని అలవాటు చేసుకోవాలని తద్వారా సమాజంలో కాలుష్య నివారణ కూడా జరుగుతుందన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజం రెడ్డి మాట్లాడుతూ సమాజ రుగ్మతలపై, సమస్యలపై ఏవీవీ విద్యార్థులు ఎప్పుడు ముందుంటారని అన్నారు. కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలను సంరక్షించే బాధ్యత ఎన్ఎస్ఎస్ వలంటీర్లపై ఉన్నదన్నారు.ఏఎస్ఐలు చంద్రమౌళి, సంపత్, ప్రభాకర్ కానిస్టేబుల్ ఉమా అధ్యాపకుడు చండీశ్వర్, జి శ్రీనివాస్, సీనియర్ వలంటీర్లు ఫయాజ్, నలిన్ సుతేజ్ అసద్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండి సారంగపాణి గృహ ప్రవేశం

## హాజరైన రేగూరి విజయపాల్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయాపాల్ రెడ్డి పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చందుపట్ల నరసింహ రెడ్డి, కౌన్సిలర్స్ అడప రామన్న, శనిగరపు రజినీ నవీన్, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్, పీఏసీఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, ముఫీన ఫాతిమా హమీద్, మైనారిటీ నాయకులు ఎండీ జలాలుద్దీన్, నాయకులు గొర్రె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండల అధ్యక్షుడిగా విజయన్




**వరంగల్ వాయిస్, బయ్యారం :** మండల కేంద్రంలోని శ్రీరామా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎం.విజయన్ ను ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ బయ్యారం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోటం జరిగింది. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు చాపల కృష్ణారెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పగడాల రామారావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను సక్రమంగా, న్యాయ బద్దంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ విలేకరికైనా అన్యాయం జరిగితే ప్రశ్నించి న్యాయం జరిగేవరకు పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ చాపల క్రిష్ణారెడ్డి, మహబూబా బాద్ జిల్లా అధ్యక్షుడు పగడాల రామారావు, జిల్లా కమిటీ మెంబర్లు రాఘవేందర్, నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా మడేలయ్య- సీతాలాదేవి విగ్రహాల ప్రతిష్ఠాపన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వడ్డేపల్లి చెరువు కట్టపై నూతనంగా నిర్మించిన దేవాలయంలో మడేలయ్య-శీతాలాదేవి, ఈద నాంచారమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన మహెూత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రిత్వికులు మణికొండ వామన్ కుమార్ శర్మ, మణికొండ ప్రవీణ్ శర్మ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మురుగు నీటి నిల్వతో దోమలు




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** మురుగు నీరు నిల్వ ఉన్న చోట్ల దోమలు పుట్టుకొస్తాయని, అలాంటి ప్రదేశంలో మురుగు నీరు నిల్వ లేకుండా ఇంటి యజమానులు తగు జాగ్రత్తలు చేపట్టాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో 4వ రోజు డివిజన్ ఆఫీసర్ సానిటరీ ఇన్ స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై మురుగు నీరు నిల్వ ఉన్న గుంతల్లో గంబుషియా చేప పిల్లలను వేసి ఉర్సు ప్రసూతి వైద్యశాల ఎదురు నుంచి ముకుంద కాలనీ వరకు రోడ్లపై పెరిగిన పిచ్చి మొక్కలను స్థానిక ప్రజలు శ్రమదానంతో తొలగించారు. గంబుషియా చేప పిల్లలు మురుగు నీటిలో ఉన్నలార్వాను తినడం వలన దోమలు పుట్టుక రావన్నారు. స్థానిక ప్రజలు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అభినందనీయమని పాల్గొన్న వారందరికీ కార్పొరేటర్ మరుపల్ల రవి కృతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్ ఆఫీసర్ వెంకన్న, వార్డు ఆఫీసర్ ఎన్.శంకర్, సంబె రజిత, ఆర్పీలు రాధిక, వినోద, శ్రీలత, సంధ్య, స్వర్ణలత, స్రవంతి, రాజేశ్వరి, సీవో మోహన్ రావు, ఏఎన్ఎం అనిత, ఆశ వర్కర్లు సుధ, అనిత, వీణ, జవాన్ ప్రశాంత్, మలేరియా సిబ్బంది ప్రదీప్, కిరణ్, సరిత, స్థానికులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో మంచినీటి అవగాహన సదస్సు నిర్వహించి డోర్ టు డోర్ వెళ్లి వాటర్ ను చెక్ చేసి ఏ విధంగా ఉంటే బాగుంటుందో ప్రజలకు చెప్పి వారికి మంచినీటిని ఎలా వాడాలో అవగాహన కల్పిస్తూ ఆయిల్ బాల్స్, బొందలలో కుంటలలో గంబుజియ ఫిష్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా బీరన్నకుంట జ్యోతి కాలనీ భగత్ సింగ్ నగర్ డివిజన్ లోని ఆర్పీలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, స్పెషల్ ఆఫీసర్, ఏఈ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్, వార్డ్ ఆఫీసర్ మున్సిపాలిటీ, జవాన్ జీవన్ కుమార్, అర్బన్ మలేరియా సిబ్బంది, డాక్టర్లు ఏఎన్ఎం ఇంజినీరింగ్ సెక్షన్, లైన్ మెన్ సాంబయ్య, డివిజన్ లోని ముఖ్య మహిళా నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిహరవీరమల్లులో అనుపమ్ ఖేర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ హరి హర వీరమల్లు'లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అత్యంత విలువైన పాత్ర పోషిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్ తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్ర నటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి మరియు వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నారు. ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం లొకేషన్ల వేటలో ఉంది. మరోవైపు నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. 'హరి హర వీరమల్లు పార్ట్-1: స్వార్డ్ లబ స్పిరిట్' త్వరలో విడుదల కానుంది.

## ఓ ఇంటివాడు కాబోతున్న చైతు..

టాలీవుడ్ హీరో నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను నటుడు నాగార్జున సోషల్‌మీడియాలో పంచుకున్నారు. నా తనయుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఈరోజు ఉదయం 9.42 గంటలకు జరిగింది. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉంది. మా కుటుంబంలోకి ఆమెను సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. నూతన జంటకు నా అభినందనలు. వీరి జీవితం సంతోషం, ప్రేమతో నిండాలని కోరుకుంటున్నా 8.8.8 అనంతమైన ప్రేమకు నాంది అని నాగార్జున పేర్కొన్నారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందించారు. కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఒకే ఫ్రేములో ..


ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న అతికొద్ది మాలీవుడ్ నటుల్లో ఒకడు ఫహద్ ఫాసిల్. పుష్ప ది రైజ్ సినిమాతో తెలుగులో సూపర్ ఫేం సంపాదించాడు. ఈ క్రేజీ యాక్టర్ గురువారం పుట్టినరోజు జరుపుకుంటుండగా.. ఇండస్ట్రీ ప్రముఖులు, కోస్టార్లు, అభిమానులు శుభాకాంక్షలు తెలియ జేసారు. తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న వెట్టైయాన్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు ఫహద్ ఫాసిల్. షూటింగ్ సమయంలో భారతీయ సినిమా సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్, రజినీకాంత్‌తో ఫహద్ ఫాసిల్ కలిసి దిగిన స్టిల్ ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ముగ్గురు స్టార్ హీరోలను ఒకే ఫ్రేమ్‌లో చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. బర్త్ డే సందర్భంగా ఇప్పటికే వెట్టైయాన్ నుంచి ఫహద్ ఫాసిల్ లుక్ విడుదల చేయగా.. కాలేజ్ స్టూడెంట్‌లా బ్యాగ్ వేసుకొని హాయ్ చెప్తున్నట్టు ఉన్న పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మరోవైపు పుష్ప ది రూల్ లుక్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది.



## కొత్త ప్రపంచంలోకి వెళతారు

**దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి**

హరీశ్ శంకర్ దర్శకత్వంలో మాస్ హీరో రవితేజ నటించిన చిత్రం 'మిస్టర్ బచ్చన్' భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హరీశ్ శంకర్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమా విశేషాలను పంచుకుంటున్నారు. 'బాలీవుడ్ మూవీ 'రైడ్'కు రీమేక్‌గా 'మిస్టర్ బచ్చన్' తెరకెక్కినప్పటికీ ఒరిజినల్ కథకు దీనికీ పోలిక ఉండదు. 70 శాతం మార్పులు చేశాం. లవ్ స్టోరీ ప్రధానంగా దీన్ని తెరకెక్కించాం. కచ్చితంగా ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఓ కొత్త ప్రపంచంలోకి వెళ్తారు. హీరో చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాడు. పాటలు కలర్‌ఫుల్‌గా ఉంటాయి. డైలాగులు ఎప్పటికీ గుర్తుపెట్టుకునేలా ఉంటాయని చెప్పారు. ఇక పవన్ కల్యాణ్‌తో తీస్తోన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' గురించి మాట్లాడుతూ ఆ సినిమా ప్రారంభించిన సమయంలో తనపై వచ్చిన ట్రోలింగ్‌పై స్పందించారు. 'తెరీ' రీమేక్ (ఉస్తాద్ భగత్‌సింగ్) ఆపేయమని నన్ను ట్రోల్ చేస్తూ 2లక్షల 68వేల నెగెటివ్ ట్వీట్స్ వచ్చాయి. రికార్డు ఇది. ఏ దర్శకుడి మీద ఈ స్థాయిలో ట్రోలింగ్ ఎటాక్ జరగలేదు. అయినా నేను సినిమా తీయడం ఆపలేదు. ఆ టీజర్ విడుదలయ్యాక నన్ను ట్రోల్ చేసిన వాళ్లందరూ సారీ చెప్పారు' అని హరీశ్ శంకర్ అన్నారు.





## ఆ విషయాన్ని ఎవరితోనూ చెప్పలేదు.

**నటి శ్రియ ఆసక్తికర కామెంట్స్**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ను ఉద్దేశించి నటి శ్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాదులోని ఓ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమె.. రానున్న రోజుల్లో పవన్‌కల్యాణ్ అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ అద్భుతమైన విజయం అందుకున్నారు. ఆయన విషయంలో నేనెంతో గర్వంగా ఉన్నా. మేమిద్దరం గతంలో 'బాలు' కోసం కలిసి వర్క్ చేశాం. ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. శ్రమపడే మనస్తత్వం కలిగిన వ్యక్తి. ఆ సినిమాలోని ఓ పాట చిత్రీకరణ సమయంలో ఆయన కాలికి గాయమైంది. పాట షూట్ పూర్తయ్యేవరకూ ఆ విషయాన్ని ఎవరితోనూ చెప్పలేదు. ప్రజలకు మంచి చేయాలని ఎప్పుడూ తాపత్రయపడేవారు. ప్రజలు ఆయన్ని ఎన్నుకోవడం సంతోషంగా ఉంది. ఆయన అద్భుతాలు సృష్టిస్తారని నేను నమ్ముతున్నా అని శ్రియ తెలిపారు. చిరంజీవితో మరోసారి కలిసి వర్క్ చేయాలనుకుంటున్నానని చెప్పారు. ప్రస్తుతం తాను 'షో టైమ్' అనే కార్యక్రమం కోసం వర్క్ చేస్తున్నానని చెప్పారు. బాలీవుడ్‌లోనూ అవకాశాలు వస్తున్నాయ న్నారు. తెలుగులో తేజ సజ్జా మూవీ కోసం యాక్ట్ చేస్తున్నానన్నారు. సినిమాకు ఇప్పుడు భాషతో సంబంధం లేదని.. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు వీక్షిస్తున్నారని తెలిపారు. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లో ఏ చిత్ర పరిశ్రమ అంటే ఇష్టమని విలేకరి ప్రశ్నించగా.. ఇండియన్ సినిమా అని చెప్పడం తనకు ఇష్టమన్నారు.



# ఘనంగా తీజ్ వేడుక

## పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్

**వరంగల్ వాయిస్, సంగెం :** గిరిజనుల సంప్రదాయ వేడుక, గిరిజన యువతులు ఇష్టంగా జరుపుకొనే తీజ్ పండగను గురువారం సంగెం మండలం పల్లరుగూడ బోరింగ్ తండా, పోచమ్మ తండా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీజేపీ నాయకులతో కలిసి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. గోధుమ విత్తనాలు నారుగా పెంచి, గిరిజన యువతులు తమ కోరిక నెరవేరాలని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అనంతరం నిమజ్జనం చేసి కుటుంబంతో సరదాగా చేసుకునే బతుకమ్మ పండగ ఇది. తీజ్ పండగ గిరిజనుల సాంస్కృతిక వైభవానికి ప్రతీక అన్నారు. శ్రావణ మాసంలో గిరిజనులు తమ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఈ పండగ జరుపుకుంటారని రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు భరత్ వీర్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించరాదని, జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య సూచించారు. గురువారం స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమం 4వ రోజు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ధర్మసాగర్ మండలం కరుణాపురం, పెద్దపెండ్యాల ఉన్నత పాఠశాల, హనుమకొండ మండలం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రత్యేక అధికారి హరితతో కలిసి సందర్శించారు. పెద్ద పెండ్యాలలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాటి నుంచి రక్షించేందుకు ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు.

తమ ఇంటికి వచ్చిన వారికి మీకు వున్న లక్షణాలు తెలపాలని వెంటనే ర్యాపిడ్ టెస్ట్ చేసి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నిర్ధారణ అయినట్లయితే దగ్గరలో ఉన్న పల్లె దవఖానా, పీహెచ్.సి, సబ్ సెంటర్లలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి తగిన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. పంచాయతీ అధికారులు మురుగు కాల్వలు, నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, గంబూజియా ఫిష్ వదలడం



జరుగుతుందని, దోమల నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు 17 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటేందుకు పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగుతుందన్నారు. పంచాయతీల్లో రహదారుల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్ర్యమంలో డీఆర్డీఓ పీడీ నాగపద్మజా, జడ్పీ సీఈఓ విద్యాలత, డీడబ్ల్యూఓ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

## ఏడుగురు వ్యక్తులతో పాటు, 1.8 కిలోల గాంజా స్వాధీనం



**వరంగల్ వాయిస్, కాటారం :** నిషేధిత గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముఠాను కాటారం పోలీసులు పట్టుకున్నారు. కాటారం పోలీస్ స్టేషన్ లో ఇంచార్జి సర్కిల్ ఇన్ స్పెక్టర్ రామచందర్ రావు వివరాలను గురువారం వెల్లడించారు. కొందరు వ్యక్తులు అక్రమంగా నిషేధిత గంజాయి



రవాణా చేస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు కాటారం సబ్ ఇన్ స్పెక్టర్ మ్యాక అభినవ్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఆదివారంపేట మూల దగ్గర ఉదయం 5 గంటలకు మాటు వేసి వుండగా ఈ నేరస్తులు పట్టుబడ్డారని వివరించారు. కాటారంకు చెందిన దుర్గం నంద కిషోర్, కదారి కార్తీక్, మారుపాక రిశ్వంత్, మెరిజాల రోహిత్, బయ్యారంకు చెందిన జగజంప్పుల విష్ణు, కొత్తపల్లికి చెందిన పెద్ది నిఖిల్ రాజ్, ఎర్రగుంటపల్లికు చెందిన జక్కు రాజేష్ లకు దుర్గం నంద కిషోర్ తన వెంట తెచ్చిన నిషేధిత గంజాయి ఇస్తుండంగా కాటారం పోలీస్ బృందం చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి 1.8 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనిని భూపాలపల్లికి చెందిన లావుడ్య సిద్దు దగ్గర రూ.36 వేలకు కొనుగోలు చేసినట్లు నంద కిషోర్ విచారణలో ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. అనంతరం వీరిపై కేసు నోమోదు చేసి రిమాండుకు తరలించామని సీఐ రామచందర్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ ఐ అభినవ్ తో పాటు కానిస్టేబుల్స్ లక్మిరాజం, హరికుమార్, జంపన్న, సాంబశివరావు, లవన్, నరేష్, హొూంగార్డు తిరుపతి పాల్గొన్నారు.

# కేయూలో సీఏటీసీ క్యాంప్

## క్యాడేట్స్‌కు పాయింటు 22 రైఫిల్‌తో శిక్షణ



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ లోని అంబేద్కర్ హాస్టల్ భవనంలో ఎన్సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ ఆర్మీ వింగ్ ఆధ్వర్యంలో 10 రోజుల సీఏటీసీ-6 క్యాంప్ నిర్వహిస్తున్నట్లు క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామ్ దొరై తెలిపారు. ఈ క్యాంపు ఆగస్ట్ 14 వరకు కొనసాగుతుందన్నారు. నాలుగో రోజు గురువారం ఎన్సీసీ క్యాడేట్స్ కు మామునూరులో ఫైరింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. మ్యాప్ రీడింగ్, లీడర్ షిప్ క్వాలిటీస్, ఆర్మీ బేసిక్, ఆర్మ్ డ్ ఫోర్స్ పై శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతి ఎన్సీసీ క్యాడేట్ కు పాయింటు 22 రైఫిల్ తో ఫైరింగ్ లో శిక్షణ ఇవ్వడంతోపాటు వాటి ప్రాధాన్యం, ఆర్మీలో వాటి ఉపయోగాల గురించి తెలిపారు. ఇండియన్ ఆర్మీలో యువత చేరడానికి ఇదొక పునాదిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ క్యాంపులో రిపబ్లిక్ డే ఉత్సవాల్లో పాల్గొనే క్యడేట్స్ ను ప్రత్యేకంగా ఎంపిక చేసి కఠోరమైన శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం ఆరు నుంచి ఏడు గంటల వరకు వ్యాయామ పద్ధతులు, ఆరోగ్య భద్రత కోసం యోగాసనాలు, ఎక్సర్సైజ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, సుబేదారి మేజర్ సుహాస్కధం, లెఫ్ట్ నెంట్ గణేష్, సెకండ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, కెప్టెన్ డాక్టర్ సబిత, ఫస్ట్ ఆఫీసర్ బాలు రెడ్డి, థర్డ్ ఆఫీసర్ శాంతి, జీసీఐ సుజిత, సీత, సూపరిండెంట్ అరుణ, కుమార స్వామి, సతీష్, మహేష్, ఏడుకొండలు, సౌరస్య, జేసీఓ, బీహెచ్ఎం, జేసీఓ ఖదంతో పాటు 580 మంది క్యాడేట్స్ పాల్గొన్నారు .

# రంగశాయిపేటలో అన్నదానం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేట రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం అయ్యప్ప ఉత్తర నక్షత్రం సందర్భంగా అయ్యప్ప స్వామి కుటీర భక్తులు అన్నదానం నిర్వహించారు. ప్రతి నెల అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర రోజున అన్న ప్రసాద వితరణ చేయడం ఆనవాయితీగా వస్తోందని వారు వెల్లడించారు. స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తమండలి అన్న ప్రసాద వితరణ అయ్యప్ప స్వామి భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బస్సులోనే వృద్ధురాలి మృతి

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో గురువారం ఆర్టీసీ బస్సులోనే వృద్ధురాలు మావిండ్ల గౌరమ్మ (70) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గౌరమ్మ కూతురు తెలిపిన వివరాల ప్రకారం..ఆరోగ్య సమస్య నిమిత్తం తొర్రూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొనుటకు పెరికేడు గ్రామం నుంచి రాయపర్తి బస్టాండ్ కి ఆటోలో వచ్చి అక్కడి నుంచి తొర్రూర్ కు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కారన్నారు. తొర్రూర్ కు వచ్చే క్రమంలో గౌరమ్మ బస్సులోనే కన్ను మూసిందని తెలిపారు. అది గమనించిన తోటి ప్రయాణికులు 108 కు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ లో తొర్రూర్ పట్టణంలోని సాయి మల్టీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే గౌరమ్మ మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com